గుర్తింపు దొరికేనా!

- ప్రత్యేక విశిష్ట గుర్తింపు కార్డుల కోసం రైతుల అవస్థలు
- మందకొడిగా ప్రక్రియ
- క్షేత్రస్థాయిలో రెవెన్యూ సమస్యలతో జాప్యం

వరిచేనులో మందు పిచికారీ చేస్తున్న రైతు (ఫైల్)

విశిష్ట గుర్తింపు సంఖ్య కార్డు (యూనిక్ ఐడీ)

ఆలమూరు: రైతుల ప్రయోజనాల కోసం తీసుకువచ్చినట్టు చెబుతున్న ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య (యూనిక్ ఐడీ) నమోదు ప్రక్రియ జిల్లాలో మందకొడిగా సాగుతోంది. అనేక మంది రైతులు రెవెన్యూ పరమైన సమస్యలతో ఇబ్బందులు పడుతూ ఉండడంతో ఈ కార్యక్రమం ముందుకు సాగడం లేదు. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం లేకపోవడంతో విశిష్ట గుర్తింపు నమోదు ప్రక్రియ వేగంగా ముందుకు వెళ్లడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతుంది. తమకు గుర్తింపు ఎప్పుడు దొరుకుతుందోనని రైతులు ఆవేదన చెందుతున్నారు.

ఆధార్ కార్డు మాదిరిగా..

దేశ పౌరులందరికీ ఇచ్చిన ఆధార్ కార్డు మాదిరిగానే సొంత భూమి ఉన్న రైతుల కోసం ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య (యూనిక్ ఐడీ)ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఆధార్ కార్డు తరహాలోనే రైతులకు కూడా 11 అంకెలతో కూడిన ప్రత్యేక నంబర్‌ను అందజేసేందుకు ఆంధ్రప్రదేశ్ ఫార్మర్ రిజిస్ట్రీ (ఏపీఎఫ్ఆర్) పథకాన్ని అమలు చేస్తోంది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని అన్ని స్వర్ణ గ్రామ పంచాయతీల్లో ఉన్న ఆర్ ఎస్‌కేల్లో యూనిక్ ఐడీ నమోదు ప్రక్రియ సాగుతోంది. ఈ గుర్తింపు సంఖ్యను పొందడం వల్ల వ్యవసాయశాఖ ద్వారా అందించే అన్ని సౌకర్యాలు, పౌర సేవలు, ప్రభుత్వ పథకాలను నేరుగా రైతులకు చేరతాయని వ్యవసాయశాఖ చెబుతోంది.

ముందుకు కదలక..

కోనసీమ జిల్లాలో 2.35 లక్షల ఆయకట్టు ఉండగా సుమారు మూడు లక్షల మంది రైతులు ఉన్నారు. ప్రస్తుతం జిల్లాలో దాదాపు 2.65 లక్షల మంది పీఎం కిసాన్ పథకాన్ని అర్హత సాధించారు. అయితే ఈ నెలాఖరు నాటికి ఇప్పటి వరకూ కేవలం 1.48 లక్షల మంది మాత్రమే విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందగలిగారు. మిగిలిన రైతులు వివిధ కారణాల వల్ల, రెవెన్యూ సమస్యలను పరిష్కరించకపోవడం వల్ల దూరమయ్యారు. నమోదు ప్రక్రియ కూడా అనుకున్నంత స్థాయిలో ముందుకు కదలడం లేదు.

వేధిస్తున్న రెవెన్యూ సమస్యలు

విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియను క్షేత్ర స్థాయిలో రెవెన్యూ సమస్యలు వెంటాడుతున్నాయి. వారసత్వంగా సంక్రమించిన భూములు వెబ్‌సైట్‌లో కనిపించక పోవడం, వక్ఫ్ భూములు, 22ఏ సమస్యలు, దేవదాయశాఖ భూమి జాబితాల్లో రైతుల సొంత భూమి నమోదు కావడం, భూమి ఒకరిదైతే వెబ్‌ల్యాండ్‌లో మరొకరి పేరున ఉండడం, 1బీల్లో ఒకరికి భూమి తక్కువగా, మరొకరికి ఎక్కువగా చూపించడం వంటి సమస్యలు రైతులను వెంటాడుతున్నాయి. గత వైఎస్సార్ సీపీ హయాంలో కొనుగోలు చేసిన భూముల వివరాలు మళ్లీ కూటమి ప్రభుత్వంలో విక్రేతదారుడి పేరిట వెనక్కి వెళ్లిపోవడం వల్ల రైతులు తరచూ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

నమోదు తప్పనిసరి

విశిష్ట గుర్తింపు సంఖ్యను రైతులందరూ నమోదు చేసుకోవాలి. దీనిపైనే వారి భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. ఇప్పటికే అన్ని స్వర్ణ గ్రామ పంచాయతీల పరిధిలోని ఆర్ఎస్‌కేల్లో నమోదు ప్రక్రియ జరుగుతోంది.

– ఏవీ రామారావు,
జిల్లా వ్యవసాయాధికారి, కోనసీమ

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

తొండంగి: మద్యానికి బానిసై మనస్తాపంతో గడ్డి మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటనపై కేసు నమోదు చేసినట్టు తొండంగి ఎస్సై జగన్మోహన్‌రావు తెలిపారు. వివరాల్లోకి వెళితే.. తొండంగి మండలం యర్రయ్యపేట పంచాయతీ కుమ్మరిపేటకు చెందిన కుమ్మరి ఏసయ్య (48) ఎద్దుల బండి కిరాయికి వెళుతూ కుటుంబాన్ని పోషించుకుంటాడు. మద్యానికి బానిస కావడంతో బాగా అప్పులు చేశారు. ఈ నేపథ్యంలో భార్య వెంకటలక్ష్మితో తరచూ గొడవపడేవాడు. ఈ క్రమంలో మంగళవారం తెల్లవారుజామున ఇంటి దగ్గరలో పొలానికి వెళ్లి గడ్డి మందు తాగాడు. గుర్తించిప వెంకటలక్ష్మి, కుటుంబసభ్యులతో కలిసి అపస్మారక స్థితిలో ఉన్న ఏసయ్యను తుని ఏరియా ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి కాకినాడ జీజీహెచ్‌కు తీసుకువెళ్లారు. అక్కడ వైద్యం పొందుతూ మంగళవారం సాయంత్రం మృతిచెందాడు. భార్య వెంకటలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

యువకుడి మృతదేహం లభ్యం

చింతూరు: ఘాట్ రోడ్డులోని వ్యూ పాయింట్ వద్ద సోకిలేరు వాగులో ఆదివారం గల్లంతైన బుంగా బాల వందన్ (18) మృతదేహం మంగళవారం నదిలో లభ్యమైంది. విహారయాత్రకు కుటుంబ సభ్యులతో వచ్చిన అతడు వాగులో గల్లంతైన విషయం తెలిసిందే.

పంజాబ్ నేషనల్ బ్యాంక్
pnb
....విశ్వాసానికి మరో పేరు !
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
రికవరీ డిపార్ట్‌మెంట్, సర్కిల్ ఆఫీస్
ఎమ్.వి.ఆర్స్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, 8వ అంతస్తు, డోర్ నెం. 9-1-45/2/9/1, వి.ఐ.పి. రోడ్డు, సి.బి.ఎం. కాంపౌండ్, విశాఖపట్నం-530003 (ఏ.పి.)

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **పంజాబ్ నేషనల్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి సెక్షన్ 13 కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఈ ఖాతా **21.07.2014** నాడు ఎన్.పి.ఏ. గా మారినది, తదుపరి **ఋణగ్రహీతలు శ్రీమతి ఐ. ఎలిజబెత్ రాణి మరియు శ్రీ ఐ. సునీల్, హౌసింగ్ లోన్ (1191306210496)** వారు **తేది: 22.06.2026** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 6,55,398.40** (అక్షరాలా ఆరు లక్షల యాభై ఐదు వేల మూడు వందల తొంభై ఎనిమిది రూపాయల నలభై పైసలు మాత్రమే) + **23.06.2026** నుండి తదుపరి వడ్డీ మరియు చెల్లింపు పూర్తయ్యే వరకు దానిపై అయ్యే ఛార్జీలతో సహా, నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది. 23.06.2026** న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ నందలి రూల్ 8 ప్రకారము **తేది: 25.09.2026** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీన పరుచుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించదమునకై శ్రద్ధ వహించవలెను.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.22.06.2026** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 6,55,398.40** (అక్షరాలా ఆరు లక్షల యాభై ఐదు వేల మూడు వందల తొంభై ఎనిమిది రూపాయల నలభై పైసలు మాత్రమే) + **23.06.2026** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/లు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించిన మొత్తములు తిసివేయబడును.

స్థిరాస్తి వివరములు

డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా (గతంలో తూర్పు గోదావరి జిల్లా), సర్పవరం ఎస్.ఆర్.ఓ పరిధిలోని (గతంలో కాకినాడ ఎస్.ఆర్.ఓ.), వాకలపూడి గ్రామం & గ్రామ పంచాయతీ, సర్వే నెం. 52/4 లోని 280.05 చదరపు గజాల నివాస స్థలము మరియు డోర్ నెం. 4-153/1 గల నివాస భవనము శ్రీమతి ఐ. ఎలిజబెత్ రాణి గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** రమణ గారి ఖాళీ స్థలం, **పడమర:** బెజవాడ కాంతమ్మ గారి స్థలం, **ఉత్తరం:** 10 అడుగుల వెడల్పు గల దారి, **దక్షిణం:** కాకి రాములు గారి స్థలం.

తేది: 25-09-2026 | అధీకృత అధికారి
ప్రదేశము: వాకలపూడి | పంజాబ్ నేషనల్ బ్యాంక్

बैंक ऑफ़ बड़ौदा
Bank of Baroda
బ్యాంక్ ఆఫ్ బరోడా
ROSAR బ్రాంచ్: నం. 3-5-822/5, మొదటి అంతస్తు, హైదర్‌గూడ మెయిన్ రోడ్, హైదర్‌గూడ, హైదరాబాద్-500029. ఇమెయిల్: vjahyd@bankofbaroda.co.in, వెబ్‌సైట్: www.bankofbaroda.com

SARFAESI చట్టం 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన
అనుబంధం IV-A & II-A (రూల్ 9(1)కు నిబంధనలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 9(1)కు నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

రుణగ్రహీత/లు, గ్యారంటార్/లు మరియు తనఖాదారు/లు: మెస్సర్స్ జి.వి.రెడ్డి (దాని భాగస్వాములు/ గ్యారంటార్లచే ప్రాతినిధ్యం వహించబడుతున్న భాగస్వామ్య సంస్థ : **శ్రీ గుడిమెట్ల విజయ భాస్కర్ రెడ్డి, శ్రీ గుడిమెట్ల సతీష్ కుమార్ రెడ్డి మరియు శ్రీమతి గుడిమెట్ల వెంకట శిరీష కుమారి**), అందరి నివాసం : నం.6-3-345/1, ఫ్లాట్ నం.102, మేఘనా రెసిడెన్సీ, ద్వారకాపురి కాలనీ, రోడ్ నం.1, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500028, **శ్రీ గుడిమెట్ల సతీష్ కుమార్ రెడ్డి (భాగస్వామి మరియు గ్యారంటార్)**, 4-44-8-9, జివి రెడ్డి స్ట్రీట్, పి అండ్ టి కాలనీ, తాడేపల్లిగూడెం, ఆంధ్రప్రదేశ్-534101, **శ్రీ గుడిమెట్ల విజయ భాస్కర్ రెడ్డి, (భాగస్వామి మరియు గ్యారంటార్)**, ఫ్లాట్ నం.401, పి.నం.62, జ్యోతి సాయి గణేష్ అపార్ట్‌మెంట్స్, శాంతినగర్, హైదరాబాద్ - 500034, **శ్రీమతి గుడిమెట్ల వెంకట శిరీష కుమారి (భాగస్వామి మరియు గ్యారంటార్)**, ఇంటి నం.6-115సి, పోస్టాఫీస్ రోడ్, శేషవాణి గారి ఇల్లు, అత్తిలి, పశ్చిమ గోదావరి, **శ్రీ తేతలి సుబ్బిరెడ్డి (గ్యారంటార్)** ఇంటి నం.102-3/3, ఎన్క్ లే అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం-530013, **శ్రీమతి కోనాల విజయ గంగా భవాని (గ్యారంటార్)**, ఇంటి నం.6-3-345/1, ఎఫ్ నం. 102, మేఘనా రెసిడెన్సీ, రోడ్ నం.1, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, **శ్రీమతి మేడపాటి సాయి కుమారి (గ్యారంటార్)**, 4-44-8-9, జివి రెడ్డి స్ట్రీట్, పి అండ్ టి కాలనీ, తాడేపల్లిగూడెం, ఆంధ్రప్రదేశ్-534101 వారి నుండి **బ్యాంక్ ఆఫ్ బరోడా, రోజర్ బ్రాంచ్, హైదరాబాద్** సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించాల్సిన బకాయి **28.09.2026** నాటికి మొత్తం **రూ.2,94,42,908.12/-** (రెండు కోట్ల తొంభై నాలుగు లక్షల నలభై రెండు వేల తొమ్మిది వందల ఎనిమిది రూపాయల పన్నెండు పైసలు మాత్రమే) మరియు **29.09.2026** నుండి దానిపై తదుపరి వడ్డీ ప్లస్ వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులను రికవరీ చేయడానికి సెక్యూర్డ్ క్రెడిటార్(ల)కు తనఖాపెట్టిన/ చార్జ్‌చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులు **బ్యాంక్ ఆఫ్ బరోడా**, రోజర్ బ్రాంచ్, హైదరాబాద్ అధీకృత అధికారి, సెక్యూర్డ్ క్రెడిటార్‌చే **నిర్మాణాత్మక స్వాధీనం** చేసుకోబడిన స్థిరాస్తులు **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన **28.10.2026**న విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(ల)కు మరియు గ్యారంటార్(ల)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

స్థిరాస్తుల వివరణ

శ్రీ జి. సతీష్ కుమార్ రెడ్డి మరియు శ్రీ జి. విజయ భాస్కర రెడ్డికి చెందిపుండి పశ్చిమగోదావరి, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, వాసవి క్లబ్ పార్క్ ఎదురుగా, పి అండ్ టి కాలనీ, వార్డు నం.10, ఆర్.యస్. నం. 380, డోర్ నం. 4-44-8 (కొత్త) వద్ద **403.78 చ.గజాల** విస్తీర్ణం గల భూమి మరియు 5202 చ.అ.ల బిల్టప్ ఏరియాతో దానిపై భవనం (జి+2)తో నివాస భూమి మరియు భవనం. **సరిహద్దులు : ఉత్తరం :** ఎ. రమాదేవి భూమి, **దక్షిణం :** వెంకటేష్ మరియు కె. సత్యనారాయణ భూమి, **తూర్పు :** ఎ. నరసింహ మూర్తి భూమి, **పశ్చిమం :** మున్సిపల్ రోడ్.

రిజర్వు ధర : రూ. 1,15,40,000/- ; బయానా : రూ. 11,54,000/- ; బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 1,00,000/-

శ్రీ జి. సతీష్ కుమార్ రెడ్డి మరియు శ్రీ జి. విజయ భాస్కర రెడ్డికి చెందిపుండి పశ్చిమగోదావరి, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, సత్యవతి నగర్, వార్డు నం.11, ఎల్.పి. నం. 69/86, డోర్ నం. 7-44-1, ఆర్.ఎస్. నం. 296, ఫ్లాట్ నం.26 వద్ద గల **274 చ.గజాల** విస్తీర్ణం గల ఖాళీ నివాస భూమి. **సరిహద్దులు : ఉత్తరం :** ఫ్లాట్ నం. 25(61'8"), **దక్షిణం :** ఫ్లాట్ నం. 27లోని సైట్, **తూర్పు :** ఫ్లాట్ నం. 32లోని సైట్, **పశ్చిమం :** 33 అ.వెడల్పు రోడ్.

రిజర్వు ధర : రూ. 30,00,000/- ; బయానా : రూ. 3,00,000/- ; బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 50,000/-

శ్రీ జి. సతీష్ కుమార్ రెడ్డి మరియు శ్రీ జి. విజయ భాస్కర రెడ్డికి చెందిపుండి పశ్చిమగోదావరి, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, వార్డు నం.11, కర్రి నర్సంహారావు నగర్, హెచ్/ఓ కర్రి సత్యవతి నగర్‌లో ఫ్లాట్ నం. 32, ఎల్.పి. నం. 69/86-ఎ, డోర్ నం. 7-44-1, ఆర్.ఎస్. నం. 296, ఫ్లాట్ నం. 32 వద్ద గల **267.20 చ.గజాల** విస్తీర్ణం గల నివాస భూమి. **సరిహద్దులు : ఉత్తరం :** ఫ్లాట్ నం. 31లోని సైట్, **దక్షిణం :** ఫ్లాట్ నం. 33లోని సైట్, **తూర్పు :** 40అ. వెడల్పు లేవుట్ రోడ్, **పశ్చిమం :** ఫ్లాట్ నం. 26.

రిజర్వు ధర : రూ. 29,20,000/- ; బయానా : రూ. 2,92,000/- ; బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 50,000/-

శ్రీ జి. సతీష్ కుమార్ రెడ్డి మరియు శ్రీ జి. విజయ భాస్కర రెడ్డికి చెందిపుండి పశ్చిమగోదావరి, అత్తిలి మండలం, కొమ్మర గ్రామం, పంచాయతీ వద్ద గల ఆర్.ఎస్. నం. 256/11, 282/2లో డోర్ నం. 3-160(కొత్త) వద్ద గల **232.8 చ.గజాల** విస్తీర్ణం గల నివాస భూమి మరియు భవనం. **సరిహద్దులు : ఉత్తరం :** ఇంటి భాగం – సి షెడ్యూల్, **దక్షిణం :** ఇరిగేషన్ కెనాల్/ఇంటి భాగం – డి షెడ్యూల్, **తూర్పు :** జి. వెంకట రెడ్డి భూమి, **పశ్చిమం :** జెడ్పి. రోడ్.

రిజర్వు ధర : రూ. 10,80,000/- ; బయానా : రూ. 1,08,000/- ; బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 25,000/-

శ్రీమతి మేడపాటి సాయి కుమారికి చెందివుండి తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ రూరల్ మండలం, రమణయ్యపేట గ్రామం, ఎపియస్‌పి ఎదురుగా, బాలాజీ నగర్, నాల్గవ స్ట్రీట్, డోర్ నం. 2-344/01 దగ్గర, ఫ్లాట్ నం. 3, ఆర్.యస్. నం. 41/12, 41/13 వద్ద గల **233.50 చ.గజాల** విస్తీర్ణం గల ఖాళీ నివాస భూమి. **సరిహద్దులు : ఉత్తరం :** ఎం.వి. సీతమహాలక్ష్మీ సైట్, **దక్షిణం :** 25అ. వెడల్పు రోడ్, **తూర్పు :** మేడపాటి కృష్ణకుమారి సైట్, **పశ్చిమం :** ఫ్లాట్ నం.2 సైట్.

రిజర్వు ధర : రూ. 44,30,000/- ; బయానా : రూ. 4,43,000/- ; బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 50,000/-

తెలిసిన తాకట్టు రుణభారాలు: లేవు

వేలం తేది : 28-10-2026, వేలం ఉ. 11.00 గం.ల నుండి మ. 03.00 గం.ల మధ్య
(10 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపుతో)

బిడ్ మరియు బయానా దాఖలుకు చివరి తేది: 27-10-2026, ఉ. 10.30 గం. వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం :
22-10-2026న ఉ. 11.00 గం.ల నుండి మ. 01.00 గం.ల వరకు ముందస్తు అపాయింట్‌మెంట్‌తో

ఏవైనా స్పష్టీకరణలు లేదా తదుపరి వివరాల కొరకు **అధీకృత అధికారి మరియు చీఫ్ మేనేజర్** వారిని **టెలిఫోన్: 040-23421635 & Cell: 88771 71915** లో సంప్రదించండి మరియు బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ **M/s PSB Alliance** వారిని వెబ్ పోర్టల్ **https://BAANKNET.com**లో కూడా సంప్రదించవచ్చు. ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం తేదీకి ముందు **https://BAANKNET.com**లో ఏర్పాటు చేసిన మార్గదర్శకాల ప్రకారం ఇ-వేలం వెబ్‌సైట్‌లో తమంతటతాము నమోదు చేసుకున్నట్లు మరియు సర్వీస్ ప్రొవైడర్ ద్వారా ఏర్పాటు చేయబడిన వర్చ్యువల్ వ్యాలెట్‌లో బయానా డిపాజిట్ చేసినట్లు రూఢీ చేసుకోవాలి. అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ లింక్ **https://www.bankofbaroda.bank.in/e-auction** రిఫర్ చేయండి / దర్శించండి.

ప్రదేశం : హైదరాబాద్, | సం/- అధీకృత అధికారి మరియు చీఫ్ మేనేజర్
తేది : 28-09-2026 | బ్యాంక్ ఆఫ్ బరోడా

స్వామి ప్రసాదం.. మరింత రుచికరం..

- అన్నవరం దేవస్థానం ప్రణాళిక
- ట్రస్ట్‌బోర్డు ఆమోదిస్తే కార్యాచరణ

సత్యదేవుని ప్రసాదం తయారు చేస్తున్న సిబ్బంది

అన్నవరం: సత్యదేవుని గోధుమనూక ప్రసాదానికి ఎంతో విశిష్టత ఉంది. తిరుపతి వేంకటేశ్వరస్వామివారి లడ్డూ తర్వాత ఈ ప్రసాదం ఎంతో ప్రాముఖ్యత సాధించింది. ఇంతటి ప్రాధాన్యమున్న గోధుమనూక ప్రసాదాన్ని మరింత రుచికరంగా, నాణ్యతగా తయారు చేసి భక్తులకు అందించేందుకు అన్నవరం దేవస్థానం ప్రణాళిక రూపొందించింది. ఈ మేరకు బుధవారం జరిగే ట్రస్ట్‌బోర్డు సమావేశంలో ఈ అంశంపై చర్చించనున్నారు.

ప్రసాదాల విక్రయంతో రూ.30 కోట్లు

అన్నవరం దేవస్థానం వార్షికాదాయం సుమారు రూ.150 కోట్లు కాగా, అందులో 20 శాతం అంటే రూ.30 కోట్లు స్వామివారి ప్రసాదం విక్రయాల ద్వారానే రావడం విశేషం. అయితే ఇటీవల స్వామివారి ప్రసాదం తెల్లగా ఉందని, గతంలో మాదిరిగా రుచిగా లేదని, త్వరగా పాడవుతోందనే ఆరోపణలు భక్తుల నుంచి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రసాదాన్ని మరింత రుచికరంగా చేసేందుకు మార్పులు చేయాలని దేవస్థానం అధికారులు భావిస్తున్నారు.

ప్రతిపాదనలు

ప్రస్తుతం సత్యదేవుని ప్రసాదం తయారీలో తెల్ల గోధుమలు, ఎం-30 రకం పంచదారను వినియోగిస్తున్నారు. ఇక నుంచి ఎర్ర గోధుమలు, ఎం- 31 రకం పంచదార ఉపయోగించాలని అధికారులు ప్రతిపాదించారు. అలాగే సత్యదేవుని ప్రసాద భవనాన్ని విస్తరించేందుకు, ప్రసాదం ప్యాకర్లకు వేడి తగలకుండా భవనం పైభాగంలో షెడ్డు నిర్మించి ప్రసాదం అక్కడకు లిఫ్ట్ ద్వారా తరలించి అక్కడ ప్యాకింగ్ చేయించాలని ప్రతిపాదించారు. ప్రసాద భవన నిర్మాణ దాత, దేవస్థానం ట్రస్ట్‌బోర్డు గౌరవ సలహాదారు మట్టే సత్యప్రసాద్ తన సొంత ఖర్చుతో ఈ నిర్మాణాలు చేయడానికి ప్రతిపాదించారు.

ఎర్ర గోధుమ నూక ధర ఎక్కువే..

ప్రస్తుతం దేవస్థానానికి టెండర్ దారుడు సరఫరా చేస్తున్న తెల్ల గోధుమనూక కిలో రూ.34.20 కాగా, ఎర్ర గోధుమనూక రేటు మార్కెట్‌లో రూ.62 నుంచి 65 మధ్యలో ఉంది. దీంతో ఎర్ర గోధుమతో ప్రసాదం తయారు చేస్తే దేవస్థానానికి ఆర్థిక భారమే అని చెప్పవచ్చు. కాగా, అక్టోబర్ ఒకటో తేదీ నుంచి తెల్ల గోధుమ సరఫరా చేయడానికే టెండర్ పిలవగా కేజీ రూ.38కి లోయెస్ట్ కొటేషన్ దాఖలు చేసినట్టు సమాచారం. అయితే ఎర్ర గోధుమ కొనుగోలుకు ట్రస్ట్ బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇస్తే ఆ మేరకు టెండర్ పిలవనున్నారు.

తగ్గనున్న లాభం

దేవస్థానంలో 150 గ్రాముల ప్రసాదం ప్యాకెట్‌ను రూ.20కి విక్రయిస్తుండగా, దానిలో దేవస్థానానికి రూ.రెండు లాభం వస్తుందని అంచనా వేశారు. అయితే ఎర్ర గోధుమ నూకతో తయారు చేస్తే ఒక ప్యాకెట్‌కు ఒక్క రూపాయి మాత్రమే లాభం వస్తుందని తెలుస్తోంది. అయితే ఎర్ర గోధుమనూక, ఎం–31 రకం ప్రసాదంతో తయారు చేస్తే ప్రసాదం దిగుబడి పెరుగుతుందని అంచనా వేస్తున్నారు.

ట్రస్ట్‌బోర్డులో చర్చిస్తాం



ఎర్ర గోధుమనూక, ఎం–31 రకం పంచదార వాడడం ద్వారా భక్తులకు మరింత రుచిగా ప్రసాదాన్ని అందించేందుకు రూపొందించిన ప్రణాళికను ట్రస్ట్ బోర్డుకు నివేదించాం. అదే విధంగా ప్రసాద భవనం విస్తరణకు అవసరమైన వ్యయాన్ని భరించేందుకు ప్రసాద భవన నిర్మాణ దాత మట్టే సత్యప్రసాద్ అంగీకారం తెలిపారు. వీటిపై కూడా ట్రస్ట్‌బోర్డు తీర్మానం మేరకు చర్యలు తీసుకుంటాం.

– నల్లం సూర్యచక్రధరరావు,
ఈఓ అన్నవరం దేవస్థానం

నేడు అన్నవరం దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సమావేశం

అన్నవరం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరంలోని వీర వేంకట సత్యనారాయణస్వామి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సమావేశం చైర్మన్ ఐవీ రోహిత్ అధ్యక్షతన బుధవారం ఉదయం 11 గంటలకు జరగనుంది. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించి తీర్మానాలు చేయనున్నారు. ప్రధానంగా దేవస్థానంలో షాపుల లీజుదారుల బకాయిల వసూలుపై చర్చించనున్నారు. గతంలో కొందరు లీజుదారుల చెక్కులు బ్యాంక్‌లో నగదు లేక బౌన్స్ అయ్యాయి. దాంతో వారికి లీగల్ నోటీసులు జారీ చేశారు. అయితే ఈ నెలలో కూడా కొన్ని చెక్కులు బౌన్స్ అయినట్టు సమాచారం.

▪ పశ్చిమ రాజగోపురం వద్ద గల రెండు షాపులలో ఒక లీజుదారునికి ఆరు నెలల సొమ్ము కట్టించుకుని షాపు అప్పగించిన అధికారులు, మరో షాపు లీజుదారు నుంచి నాలుగు నెలల సొమ్ము మాత్రమే కట్టించుకుని షాపు అప్పగించడం గత నెలలోనే తీవ్ర దుమారం రేపింది. ఈ ఉదంతంపై ట్రస్ట్‌బోర్డు సభ్యులు కూడా ఎందుకనో మౌనంగానే ఉన్నారు. తాజాగా ఆ లీజుదారుడు తమ షాపునకు చెట్టు అడ్డుగా ఉందని, మొదటి షాపు షెడ్డు ముందుకు వచ్చిందని, అందువల్లన తమ వ్యాపారం జరగడం లేదని అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై ట్రస్ట్‌బోర్డులో చర్చ జరుగనుంది. అయితే నాలుగేళ్లుగా అక్కడ ఆ చెట్టు అలా ఉండగానే మిగిలిన లీజుదారులు వ్యాపారం చేశారని అధికారులు చెబుతున్నారు.

▪ అక్టోబర్ ఒకటో తేదీ నుంచి దేవస్థానానికి అవసరమైన నిత్యావసర వస్తువుల సరఫరాకు సంబంధించి దాఖలైన లోయెస్ట్ టెండర్లను సమావేశంలో ఆమోదించనున్నారు. అదే విధంగా మరో 15 అంశాలపై కూడా ట్రస్ట్‌బోర్డులో చర్చించనున్నారు. వచ్చే నెలలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉన్నందున ఎన్నికల కోడ్ కారణంగా ట్రస్ట్ బోర్డు సమావేశాలు జరిగే అవకాశం లేదు. అందువల్ల దసరా, కార్తిక మాసం ఏర్పాట్లుకు సంబంధించిన అంశాలపైనా సమావేశంలో చర్చిస్తారు.

అదుపు తప్పి.. వాగులోకి దూసుకెళ్లి..

- పొల్లూరు జలపాతం సమీపంలో కారు ప్రమాదం
- నలుగురు యువకులకు గాయాలు

చింతూరు ఆస్పత్రిలో క్షతగాత్రుడికి వైద్య చికిత్స

వాగులోకి దూసుకుపోయిన కారు

మోతుగూడెం/చింతూరు: చింతూరు మండలం పొల్లూరు జలపాతం సమీపంలోని వాగులోకి మంగళవారం ఓ కారు అదుపు తప్పి పడిపోయింది. ఈ ఘటనలో కారులోని విజయవాడకు చెందిన శంకర్, సుభాష్, యోగేష్, విజయ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న మోతుగూడెం ఎస్సై నాజర్ హుస్సేన్, సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. నలుగురు యువకులను మోతుగూడెం ఏపీ జెన్‌కో హాస్పిటల్‌కు, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం చింతూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందజేసి, పరిస్థితి విషమంగా ఉండడంతో భద్రాచలం ఆస్పత్రికి తరలించారు. ఆ నలుగురు యువకులూ విజయవాడ నుంచి మోతుగూడెం, పొల్లూరు పర్యాటక ప్రాంతాలను చూడడానికి వచ్చినట్లు సమాచారం.

సచివాలయ ఉద్యోగులపై ప్రభుత్వ తీరు అమానుషం

స్టీఫెన్ ఆనంద్

బోట్‌క్లబ్ (కాకినాడ): సమస్యలు పరిష్కరించాలని నిరసన తెలుపుతున్న సచివాలయ ఉద్యోగులపై కూటమి ప్రభుత్వం వ్యవహరించిన తీరు అమానుషమని వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెవరెండ్ స్టీఫెన్ ఆనంద్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని శాంతియుత ఆందోళన చేస్తున్న ఉద్యోగులపై దాడులు చేయడం దారుణమన్నారు. కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. ప్రస్తుతం కొత్త పింఛన్ల పేరుతో స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో క్రిస్టియన్ మైనార్టీలమంతా సత్తా చూపుతామని, వైఎస్సార్ సీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామన్నారు. ఈ విషయంలో క్రిస్టియన్ మైనార్టీలందరూ ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి శ్రేణులను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.

గోదావరిలో మహిళ గెంటివేత!

- తాడిపూడిలో ఘటన
- నదిలో పోలీసుల గాలింపు

తాడిపూడి వద్ద గోదావరిలో గాలిస్తున్న ఎస్సై, సిబ్బంది

ఆదిలక్ష్మి (ఫైల్)

తాళ్లపూడి: మండలంలోని తాడిపూడి వద్ద గోదావరిలో ఓ మహిళను గెంటివేశారన్న వార్త కలకలం రేపింది. తాళ్లపూడి ఎస్సై టి.రామకృష్ణ, బాధిత మహిళ కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పోలవరం మండలం పట్టిసీమ గ్రామానికి చెందిన వింటి ఆదిలక్ష్మి (36) తాళ్లపూడిలోని ఓ స్వీట్ షాపులో పనిచేస్తోంది. రోజు మాదిరిగానే సోమవారం రాత్రి 7 గంటల సమయంలో షాపులో పనిముగించుకుని ఇంటికి బయలుదేరింది. ఈ క్రమంలో తాడిపూడి గ్రామానికి చెందిన షేక్ యాకోబు ఆటో ఎక్కింది. అతడు తాడిపూడి శ్మశాన రేవు వద్ద ఆమెను గోదావరిలో తోసేసినట్లు చెబుతున్నారు. అయితే ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు మంగళవారం గోదావరిలో ఆదిలక్ష్మి కోసం పడవలపై గాలింపు చర్యలు చేపట్టారు. రాత్రి వరకు వెతికినప్పటికీ ఆమె ఆచూకీ మాత్రం లభించలేదు. ఆదిలక్ష్మి భర్త లేడు. వివాహమైన కుమార్తె ఉంది.

పోక్సో కేసు నిందితుడికి 20 ఏళ్ల జైలు

సీతానగరం: పోక్సో కేసులో నేరం రుజువు కావడంతో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.5 వేల జరిమానా విధిస్తూ కాకినాడ ప్రత్యేక పోక్సో కోర్టు మంగళవారం తీర్పునిచ్చింది. జరిమానా చెల్లించకపోతే మరో 3 నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని, ఆ మొత్తాన్ని బాధితురాలికి అందించాలని ఆదేశించింది. వివరాల్లోకి వెళితే.. సీతానగరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఏడేళ్ల బాలికపై 2020లో కొవ్వూరుకు చెందిన గుమ్మడి రాజశేఖర్ (25) లైంగిక దాడికి పాల్పడ్డాడు. దీనిపై అప్పటి ఈస్ట్ జోన్ డీఎస్పీ పి.సత్యనారాయణరావు నేతృత్వంలో చార్జిషీట్ దాఖలు చేయగా, స్పెషల్ పీపీ పి.శ్రీదేవి సమర్థంగా వాదనలు వినిపించారు. కేసు విచారణలో ప్రతిభ కనబరిచిన పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను ప్రస్తుత డీఎస్పీ జీవన, సీఐ ఎస్‌వీవీఎస్ మూర్తి, ఎస్ఐ ఎల్.శ్రీను నాయక్‌లను, ఇతర సిబ్బందిని జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్ అభినందించారు.

బ్యాంకు ఉద్యోగికి మూడేళ్లు..

తొండంగి: బ్యాంకులో నగదును దుర్వినియోగం చేసి, మోసానికి పాల్పడిన ఉద్యోగికి మూడేళ్ల జైలు, రూ.10 వేల జరిమానా విధిస్తూ తుని అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వి.గోపాలకృష్ణ మంగళవారం తీర్పు ఇచ్చారు. తొండంగి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కార్పొరేషన్ బ్యాంకు తొండంగి శాఖలో అకౌంటెంట్‌గా పనిచేసిన కోర్నాల రమణారావు 2006లో ఆ బ్యాంకు నగదు రూ.25 లక్షలు దుర్వినియోగం చేసినట్టు వచ్చిన ఫిర్యాదుపై అప్పట్లో ఎస్సై బీహెచ్ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేశారు. విచారణలో నేరం రుజువు కావడంతో నిందితుడికి మూడేళ్ల జైలు, రూ. పది వేల జరిమానా విధిస్తూ తుని అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ జడ్జి వి.గోపాలకృష్ణ తీర్పునిచ్చారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరఫున ఏపీపీ కేఎస్ఎస్ లక్ష్మీదేవి వాదనలు వినిపించారు.

ఆర్టీసీ డ్రైవర్‌కు ఏడాది..

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): బస్సును నిర్లక్ష్యంగా నడిపి ఒకరి మృతి కారణమైన ఆర్టీసీ డ్రైవర్‌కు కోర్టు ఏడాది జైలు, రూ.5 వేల జరిమానా విధించింది. రాజమహేంద్రవరంలోని ప్రకాశం నగర్ ఎస్సై ఆర్ఎస్‌కే బాజీలాల్ మంగళవారం తెలిపిన వివరాల ప్రకారం.. అనపర్తికి చెందిన భవనం రాఘవరెడ్డి ఆర్టీసీ డ్రైవర్‌గా పని చేస్తున్నారు. 2019 అక్టోబర్ 19న బస్సుతో రాజమహేంద్రవరం ఆర్టీసీ కాంప్లెక్స్ ఇన్ గేట్ వద్ద యాతం నాగేశ్వరరావును ఢీకొనడంతో అతడు తీవ్ర గాయాలై మృతి చెందాడు. ఈ ఘటనపై ప్రకాశం నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. విచారణలో నేరం రుజువు కావడంతో రాఘవరెడ్డికి పైవిధంగా శిక్ష విధిస్తూ రాజమహేంద్రవరం ఒకటవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ భానుసాయి తీర్పు ఇచ్చారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మరో నెల జైలు శిక్ష అనుభవించాలన్నారు.

ఇండిగో విమానం రద్దు

కోరుకొండ: హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరం విమానాశ్రయానికి మంగళవారం రాత్రి 9.40కు చేరాల్సిన ఇండిగో విమాన సర్వీసు రద్దయ్యింది. హైదరాబాద్ నుంచి రావాల్సిన ఈ సర్వీసు తొలుత సాంకేతిక కారణాలతో రాత్రి 11.15 గంటలకు చేరుతుందని ప్రకటించారు. అయితే నిర్వహణాపరమైన కారణాలతో రద్దయినట్టు తెలిపారు. దీంతో హైదరాబాద్ వెళ్లాల్సిన ప్రయాణికులు ఇతర మార్గాల్లో తరలివెళ్లారు.

విజేతలు వారిద్దరే..

కోటికేశవరంలో ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్

కోరుకొండ: మండలంలోని కోటికేశవరం ఎంపీపీ పాఠశాలలో ఎస్ఎంసీ ఎన్నికల సందర్భంగా విచిత్రం చోటు చేసుకుంది. సాధారణంగా విద్యార్థుల తల్లిదండ్రులను సభ్యులుగా ఎన్నుకుని, వారిలో చైర్మన్, వైస్ చైర్మన్‌ను ఎంపిక చేస్తారు. కానీ ఈ పాఠశాలలో కేవలం ఇద్దరే విద్యార్థులు ఉండడంతో వారి తల్లులే సభ్యులుగా ఎంపికయ్యారు. వారే చైర్మన్, వైస్ చైర్మన్‌గా కొనసాగారు. కాగా.. కోరుకొండ మండలంలోని 55 పాఠశాలల్లో ఐదుచోట్ల ఎన్నికలను స్థానికులు బహిష్కరించారు.

రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు అస్మిత


అస్మితను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కరప: మండలంలోని వేళంగి మెర్ల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థిని పుల్లెపు అస్మిత రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైంది. పిఠాపురంలోని ఆర్ఆర్‌బీహెచ్ పాఠశాల మైదానంలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎస్‌జీఎఫ్ బాక్సింగ్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచింది. తద్వారా రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాకుర్తి త్రిమూర్తులు మాట్లాడుతూ అస్మిత త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలలో జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు. బాలికతో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు కంకణాల శ్రీనివాసరావు, గుబ్బల వేణుగోపాలరావులతో పాటు స్థానిక మార్షల్ ఆర్ట్స్ కోచ్ లవరాజును అభినందించారు. అలాగే పాఠశాల వ్యవస్థాపక వారసులు మెర్ల వీరయ్య చౌదరి, బోండా వెంకన్నరావు, ఎస్ఎంసీ చైర్మన్, సభ్యులు అభినందనలు తెలిపారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): అనారోగ్యంతో బాధపడుతున్న మహిళ ఆత్మహత్యకు ప్రయత్నించి, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. స్థానిక కొత్తపేటకు చెందిన బూరాడ వెంకట రమణమ్మ అనారోగ్యంతో బాధపడుతోంది. ఆమెకు సుగర్ వ్యాధి అధికమై శరీరంపై పుండ్లు తగ్గకపోవడంతో మనస్తాపం చెంది మంగళవారం నిద్ర మాత్రలు మింగేసింది. కుటుంబ సభ్యులు ఆమెను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా మృతి చెందింది. ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Services

CHANGE OF NAME

▪ I, BATTULA SEKHAR BABU S/o. BATTULA BHEEMANNA, D.No. 4-19, Siddardha Nagar, Ramachandrapuram, Vegayammepeta, E.G. Dt., A.P. 533262, I have changed my name from BATTULA SEKHAR BABU (Old name) to BATTULA SEKHAR (New name) henceforth I am being called BATTULA SEKHAR S/o. BATTULA BHEEMANNA, for all purposes. [HA-9225]

Wanted

▪ రాజమండ్రిలోని ప్రముఖ పేపర్ మిల్లులో పనిచేయుటకు మగ హెల్పర్లు కావలెను నో క్వాలిఫికేషన్, వ. 18-45 జీతం: 13000. PF, ESI. డ్యూటీ: 8 గం. ✆ 73861 78618 [B-803457]

▪ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించిన మా సంస్థ SPP లో మార్కెటింగ్ చేయుటకు GM లు కావలెను. సంప్రదించండి. ✆ 72784 79999 [B-1317099]

▪ ప్రముఖ కార్పొరేట్ కంపెనీ వారి ఉద్యోగ అవకాశం. చీఫ్ మేనేజర్స్ (10 Nos) 40 + M/F కావలెను. Govt/Private & Rtrd / VRS కూడా అర్హులు. SPL ప్యాకేజీ కలదు. ✆ 94907 45099 [R-8418]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.